క్లుప్తంగా

అన్నప్రసాద పాత్రలు వితరణ



ఆలయ కమిటీకి వంట పాత్రలను అందజేస్తున్న దాతలు

కంచిలి: కంచిలి ప్రజల ఆరాధ్య దైవం కంచమ్మ తల్లి ఆలయ ఆవరణలో ప్రతీ సంక్రమణం నాడు చేపడుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి అవసరమైన రూ.50వేలు విలువైన రెండు అల్యూమినియం డేక్సాలను దాతలు గురువారం అందజేశారు. ప్రేమ్ కుమార్ అగర్వాలా జ్ఞాపకార్థం కుమారుడు ప్రవీణ్‌కుమార్ అగర్వాలా, సత్యనారాయణ అగర్వాలా జ్ఞాపకార్థం కుమారుడు ఆశిష్ అగర్వాలా, కొంచాడ కృష్ణారావు జ్ఞాపకార్థం మనవడు పాట్నూరు కృష్ణప్రసాద్‌ల ఆర్థిక సహాయంతో వీటిని దేవస్థానానికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధిత కుటుంబానికి సాయం



నగదు అందిస్తున్న ఎస్‌జీఎఫ్ సంస్థ సభ్యులు

కవిటి: మండలంలోని కపాసుకుద్ది పంచాయతీకి చెందిన భాస్కరరావు కొంతకాలంగా చర్మ సంబంధిత క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌జీఎఫ్ సంస్థ నిర్వాహకులు బుధవారం రూ.10,500 నగదు అందించి ఉదారత చాటుకున్నారు. అదే విధంగా, ముత్యాలపేట గ్రామ యువకులు సైతం రూ.7200 విరాళాలు సేకరించి అందించారు. దాతలు పేద కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

ముగిసిన వార్షిక సభలు



సభలకు హాజరైన క్రైస్తవులు

టెక్కలి: టెక్కలి లివింగ్ స్టోన్ చర్చిలో గురువారం వార్షిక సభలు ముగిశాయి. పాస్టర్ కె.అబ్రహం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభల్లో ముఖ్య వక్తలు ప్రభుతేజ, జె.ఆశీర్వాదం తదితరులు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో కె.ఐజాక్, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ ఆలయ ప్రతిష్టాపనోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సోంపేట: పలాసపురంలో దత్తాత్రేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ పాలాకి రమణ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటమే శరణ్యం



పైల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: సాయుధ పోరాటమే దేశ విముక్తికి సరైన మార్గమని నమ్మి కామ్రేడ్ పైల వాసుదేవరావు విప్లవబాట పట్టారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. స్వగ్రామమైన రిట్టపాడులో గురువారం వాసుదేవరావు 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పైల స్మారక స్థూపం వద్ద ప్రజా సంఘ నాయకులు విప్లవ జోహార్లు చేసి నివాళిలు అర్పించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ జుత్తు వీర్రాస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు బతకల ఈశ్వరమ్మ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రామారావు, కార్యదర్శి సోమేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు సవర బంగ్లాకుమార్, పైల రామారావు, పైల అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయ ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభం

టెక్కలి: మండలంలోని సీతారాంపల్లిలో అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. శనివారం అన్నదానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



కవిటి: కవిటిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, నర్తు రామారావు, నాయకులు



టెక్కలి: భీంపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ మంజు తదితరులు



సంతబొమ్మాళి: కొల్లిపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ వసంతరెడ్డి, నాయకులు

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి



కవిటిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో జనసందోహం



కాశీబుగ్గ: 12వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాతో తప్పెటగుళ్ల కళాకారుల ప్రదర్శన



కాశీబుగ్గ: 12వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: రాజకీయాలకు ముందే నిరుపేదలు, కార్మికుల తాగునీరు అందించానని, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని, జగనన్న సహకారంతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని మంత్రి, పలాస వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో గురువారం 9, 10, 12, 11వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమానికి అనేక పనులు చేపట్టామని, ఇంకా చేయాల్సినవి చేస్తామని హామీఇచ్చారు. ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, కౌన్సిలర్లు పోతనపల్లి ఉమాకుమారి, గీతా శర్వాణి, బోర చంద్రకళ, ప్రభుత్వ విప్ శంకర్ పండా, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, నాయకులు పోతనపల్లి హరి, శర్వాణ రమేష్, రోణంకి శాంతి కుమారి, సురేంద్ర నారాయణ త్యాడి, దున్న సత్యం, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో వైఎస్సార్‌సీపీకే పట్టంకట్టండి..

కవిటి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం అసెంబ్లీ స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలోనున్న తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పిలుపునిచ్చారు. గురువారం కవిటిలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, తిలక్‌ను గెలిపించి సీఎం జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, నాయకులు నర్తు నరేంద్ర యాదవ్, ఎస్.బాబూరావు, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, పూడి లక్ష్మణరావు, పూడి నీలచలం, ధర్మారావు, మానెక శంకర్ ప్రధాన్, పాండవ శేఖర్, బెందాళం రమణమూర్తి, బర్ల నాగభూషణం, పీఎం తిలక్, ఎన్ని అశోక్, పిన్నింటి జయరాం, పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటు..

సంతబొమ్మాళి: ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ, టెక్కలి వైఎస్సార్ సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. కొల్లిపాడులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, సర్పంచ్ గౌరును ఉషారాణి, ఎంపీటీసీ శ్రీలత, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు సవరయ్య, టి.రమణారెడ్డి, ఆర్.రామిరెడ్డి, జె.బాబూరావు, బి.మోహన్‌రెడ్డి, జె.దశరథరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నందిగాం: కొండపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నాయకులు



కాశీబుగ్గ ఎస్సీవీధిలో జన సందోహం



కంచిలి: శాసనాంలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీ ఇప్పిలి లోలాక్షి, నాయకులు

పూలే జీవితం ఆదర్శనీయం



కవిటి: పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కవిటి హెచ్‌ఎం మల్లేశ్వరరావు



సోంపేట: పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



కంచిలి: పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కవిటి: నేటి తరానికి మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమైనదని కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.మల్లేశ్వరరావు అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సోంపేట: జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని బీసీ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు అన్నారు. సోంపేట పట్టణంలో పూలే జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రతినిధులు కొరికాన తర్నిరావు, దుపాన బైరాగి రెడ్డి,నలిల నాగేశ్వర రావు, బత్తుల బాలకృష్ణ, సంది లోకనాథం పాల్గొన్నారు.

కంచిలి: మండల కార్యాలయాల సముదాయం వద్ద పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్కల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం బి.గిరి, రిటైర్డు హెచ్‌ఎం సాహుకారి సోమేశ్వరరావు, ఉపాధ్యాయుడు బుడ్డెపు కామేష్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.



కాశీబుగ్గ: పూలేకు నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



కాశీబుగ్గ: పూలేకు నివాళులు అర్పిస్తున్న గోశాల ప్రతినిధులు

కాశీబుగ్గ: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో బీజేపీ పలాస కన్వీనర్ రామానందస్వామి ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాల కృష్ణయాదవ్, మున్సిపల్ అధ్యక్షులు వైశ్యరాజు మోహన్‌రాజు పాల్గొన్నారు. అదే విధంగా, గోశాల అధ్యక్షుడు లక్కోజు ధర్మారావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు టొంప యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



కంచిలి: మక్కా మసీదు ఈడిగలో ముస్లింలకు ఉపదేశిస్తున్న ఇమామ్ ఎండీ థాసిర్



ఇచ్ఛాపురం: కస్పా మసీదు వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ముస్లిం చిన్నారులు

రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలంతా ఒకరికొకరు ఈద్‌ముబారక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: జామియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఇచ్ఛాపురం: రంజాన్ సందర్భంగా జామియా మసీదు వద్ద ముస్లింలు



కాశీబుగ్గ: జామియా మసీదు వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వలంటీర్ల రాజీనామా



కవిటి: రాజీనామా చేసిన సీహెచ్ కపాసుకుద్ది వలంటీర్లు



కోటబొమ్మాళి: రాజీనామా పత్రాలతో గంగరాం గ్రామ వలంటీర్లు

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీలో గ్రామ వలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. సుమారు 60 మంది వలంటీర్లు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాజీనామా పత్రాలను అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, ఎంపీటీసీ పి.హేమలత, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు డి.శ్రీను, ఎస్.సోమేష్, ఎస్.సాబతో, కె.తిరుమలరావు, బి.తులసీరావు, పి.రమణబాబు, వి.అశోక్, జీవన్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని సీహెచ్ కపాసుకుద్ది పంచాయతీ గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు సర్పంచ్ కాయ దమయంతి, నేతలు కాయ భీమసేన్, పులకల శ్రీరాములు, పాతిన వెంకటరావులకు తమ నిర్ణయాన్ని తెలిపి రాజీనామా పత్రాల్ని ఆమోదించాలని విజ్ఞప్తిచేశారు.

కోటబొమ్మాళి: గంగరాం సచివాలయం పరిధిలోని ఐదుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు.



టెక్కలి: గ్రామ వలంటీర్లతో దువ్వాడ శ్రీనివాస్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని వజ్రపుకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో 33 కె.వి.విద్యుత్ లైన్‌లు, స్తంభాల మార్పు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖాధికారులు జి.ప్రసాద్, ఎల్.యోగి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

ప్రజాసేవకే ప్రాధాన్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని 10వ వార్డులో గురువారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన డాక్టర్ సీదిరి అప్పలరాజు పైపులైన్ లీకై కాలువలోకి తాగునీరు వృథాగా పోతుండటాన్ని గమనించారు. వేసవితాపంలో మంచినీరు వృథా సరికాదని, వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.



పైపులైన్ లీకేజీని పరిశీలిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మంత్రి సీదిరి అప్పలరాజు ప్రచారం నేడు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం మందస మండలంలో పర్యటిస్తారని క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. సాయంత్రం 6 గంటలకు నల్ల బొడ్లూరు, 6.30 గంటలకు బహాడపల్లి, 7 గంటలకు గుడ్డిమీద బహాడపల్లి, 7.30 గంటలకు పల్లిబహాడపల్లి, 8 గంటలకు సరియాపల్లిలో ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని కోరారు.